ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 244
బుధవారం 16 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ
రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 15)
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు.కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, ▶2లో

50 శాతానికి మించి స్థానిక రిజర్వేషన్లు!

చంద్రబాబు వ్యూహం ఏంటి?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 15)
రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు ఒకవైపు ఏర్పాట్లు జరుగుతుండగా, ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధమంటూ ప్రకటనలు చేస్తున్నాయి. అయితే పెంచిన బీసీ రిజర్వేషన్ల వల్ల అసలు ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతన్నాయని చెబుతున్నారు. వచ్చేనెల 3న కొత్త ఓటర్ల జాబితా ప్రకటిస్తున్నందున ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. ఈ దిశగా ఎన్నికల సంఘం ఇప్పటికే పలు ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం ఓటర్ల జాబితా ప్రచురణతోపాటు వార్డుల విభజనపై నోటిఫికేషన్లు జారీ చేసిందని చెబుతున్నారు. అయితే పెంచిన రిజర్వేషన్ల వల్ల మొత్తం రిజర్వేషన్లు 50 దాటుతున్నాయని, సుప్రీం తీర్పు ప్రకారం 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్ల పెంపునకు అవకాశం ఉందని వాదిస్తోంది. దీంతో షెడ్యూల్ ప్రకటన వచ్చేవరకు స్థానిక ఎన్నికలు జరుగుతాయో లేదో చెప్పలేని పరిస్థితి ఉందని అంటున్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ రిజర్వేషన్లు అమలు చేస్తే మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటనున్నాయని అంటున్నారు. బీసీలకు 34 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే మొత్తం రిజర్వేషన్లు 55 శాతం అవుతాయని అంటున్నారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు వ్యతిరేకంగా ఉండటం వల్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎవరైనా న్యాయసమీక్షకు వెళితే ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనేది టెన్షన్ పుట్టిస్తోందని చెబుతున్నారు.నిజానికి రిజర్వేషన్లు పెంచాల్సివస్తే డెడికేటెడ్ కమిషన్ నియమించి ఆ కమిషన్ సూచనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీం గతంలో తీర్పునిచ్చిందని కొందరు న్యాయనిపుణులు చెబుతున్నారు. దీనిప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ను నియమించింది. ఈ కమిషన్ రాష్ట్రంలో సామాజిక పరిస్థితులను అధ్యయనం ▶2లో

రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు.. ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 15)
రష్యా నుంచి చమురు కొనుగోలుచేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురానుంది. అయితే, ఈ బిల్లు లో భారత్ పేరును ప్రత్యక్షంగా చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ చట్టసభ్యులు ప్రతిపాదించారు.దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా , ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ ఇప్పటికే 86-11తో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ బిల్లులో రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాల పేర్లను నేరుగా ప్రస్తావించలేదు. కేవలం చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలంటూ పేర్కొన్నారు. దీన్ని సవరించాలని తాజాగా చట్టసభ్యులు ప్రతిపాదించారు. 100 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో ▶2లో

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

గుండెపోటుతో ఆళ్ల నాని మృతి
1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని
గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని




(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 15)
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు.ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో ▶2లో

జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 15)
జెన్‌జీ (Gen Z), జెన్ ఆల్ఫా (Gen Alpha) తరాలకు చెందిన యువత కూడా నాయకత్వ బాధ్యతలు స్వీకరించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆశయాలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని.. వారు ముందుకు రావాలని కోరారు. దేశం మనకు ఏం చేసిందని ప్రశ్నించకుండా.. మనం దేశం కోసం ఏం చేశామని ప్రశ్నించుకోవాలని సూచించారు. తమిళనాడు లోని డాక్టర్ ఎం.జి.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ▶2లో

2029కి ముందే ఎన్డీయే పాలిత 21 రాష్ట్రాల్లో అమల్లోకి ఉమ్మడి పౌరస్మృతి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 15)
వచ్చే లోక్‌సభ ఎన్నికలకు (2029) ముందే భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పాలిత 21 రాష్ట్రాల్లో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అమలవుతుందన్న ధీమాను కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం, గత 25 ఏళ్లలో గుజరాత్ రాష్ట్రం సాధించిన విజయాలను ఆదివారం ముంబయిలో ఆయన మీడియాకు వివరించారు. "ముస్లిం మహిళలకు సమాన హక్కులు కల్పిస్తూ ముమ్మారు తలాక్‌ను నిషేధించాం. భారతీయ న్యాయ సంహితద్వారా దేశంలో నేర న్యాయ వ్యవస్థను బలోపేతం చేశాం. దీనివల్ల పలు ▶2లో

నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్.. పలు కార్యక్రమాలకు శ్రీకారం

నెల్లూరు నగరంలో ఆధునికీకరించిన రెండు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవం
కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేశ్
కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 15)
రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (సెప్టెంబర్ 16) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు నియోజకవర్గాల్లో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందుకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ వివరాలు విడుదలయ్యాయి.పర్యటనలో భాగంగా తొలుత ▶2లో



విశాఖలో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందా ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 15)
స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కూటమి సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించాలని పట్టుదలగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కూటమి సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించాలని పట్టుదలగా ఉంది. దానికి దారి చూపించిన వారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని చెప్పక తప్పదు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ తనకు పొత్తులలో భాగంగా దక్కిన 21 సీట్లకు గానూ మొత్తం గెలుచుకుని ఏపీ రాజకీయాల్లోనే కాదు దేశ రాజకీయాల్లోనే సంచలనం క్రియేట్ చేశారు. దాంతో ఇది కూటమి పార్టీలకు కూడా మోజు పెంచింది. ఇపుడు ఆ ముచ్చట తీర్చుకోవడానికి తగిన అవకాశం దక్కింది అని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే మొత్తం సీట్లు అన్నీ కూటమి గెలుచుకోవాలని పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఇపుడు అదే దిశగా అంతా ముందుకు సాగుతున్నారు. ▶2లో

భాజపాకు షాక్.. బిహార్‌లో యూసీసీకి జేడీయూ నో

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 15)
బిహార్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు తాము వ్యతిరేకమని జేడీయూ స్పష్టంచేసింది. పార్లమెంట్‌లో యూసీసీ బిల్లుకు తాము మద్దతు తెలిపినప్పటికీ.. రాష్ట్రంలో అమలుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆ పార్టీ సీనియర్ నేత శ్యామ్ రజక్ వెల్లడించారు. ఇదే విషయాన్ని పార్టీ అధినేత నీతీశ్ కుమార్ ఇప్పటికే స్పష్టంచేశారని చెప్పారు. 2029 నాటికి 21 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో యూసీసీ అమల్లోకి వస్తుందంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై శ్యామ్ రజక్ స్పందించారు.బిహార్‌లో ప్రస్తుతం సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం అధికారంలో ఉందని, ఎన్డీయేలో నీతీశ్ కుమార్ భాగస్వామిగా ఉన్నారు కదా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానికి శ్యామ్ రజక్ బదులిచ్చారు. ముఖ్యమంత్రి భాజపాకు చెందిన వ్యక్తి ▶2లో





మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాలలో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు.వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు.. ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన

భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ రిప్రజెంటేటివ్ స్టేనీ హోయర్ ప్రతిపాదించారు. కాగా.. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మరో డెమోక్రటిక్ నేత ప్రతిపాదించడం గమనార్హం. ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టుల లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకునే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది.

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

కూడా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

2029కి ముందే ఎన్డీయే పాలిత 21 రాష్ట్రాల్లో అమల్లోకి ఉమ్మడి పౌరస్మృతి

రాష్ట్రాల్లో ఏడాది వ్యవధిలోనే వివిధ కేసుల్లో దోషులకు శిక్షల విధింపు 30శాతం పెరిగింది. బాధితులకు మూడేళ్లలోపే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాం" అని అమిత్ షా తెలిపారు. మన దేశంతో కశ్మీర్ విలీనం సంపూర్ణమైందని చెబుతూ రాజ్యాంగ అధికరణలు 370, 35ఎ రద్దును గుర్తు చేశారు. ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి పథంలోకి మళ్లించినట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ చొరబాటుదారులను ఎలా గుర్తించగలుగుతున్నారో వెల్లడించేందుకు నిరాకరించారు. ప్రతి ఒక్క అక్రమ చొరబాటుదారుణ్నీ గుర్తించి దేశం నుంచి పంపించాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ హయాంలో దేశంలో అవినీతి, కులతత్వం, వారసత్వ రాజకీయ రుగ్మతలకు కాలం చెల్లిపోయిందని, పనితీరు ప్రాతిపదిక రాజకీయాల శకం మొదలైందని అమిత్ షా తెలిపారు.

భాజపాకు షాక్.. బిహార్‌లో యూసీసీకి జేడీయూ నో

అయినప్పటికీ.. ప్రభుత్వం మిత్రపక్షాల మద్దతుతో నడుస్తోందని గుర్తుచేశారు. యూసీసీ విషయంలో తమ వైఖరి సుస్పష్టం అని, కాబట్టి అమలు ప్రస్తావనే ఉత్పన్నం కాదని ఆయన పునరుద్ఘాటించారు.

మరోవైపు, ఉమ్మడి పౌరస్మృతి అమలు అంశంపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన ఆర్జేడీ భాజపాపై విమర్శలు గుప్పించింది. మరోసారి ఆ పార్టీ విద్వేష రాజకీయాలకు తెరతీసిందని విమర్శించింది. "భాజపాకు ఇటీవల అనేక ఎదురుదెబ్బలు తగిలాయి. అందుకే తన పాత ఎత్తుగడ మొదలుపెట్టింది. విద్వేష రాజకీయాలను తిరిగి తీసుకొచ్చింది" అని పార్టీ అధికార ప్రతినిధి శక్తి యాదవ్ పేర్కొన్నారు. బిహార్ ప్రజల నరనరాల్లో లౌకికవాదం ఉంటుందనే విషయాన్ని భాజపా గుర్తుంచుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో యూసీసీ అమలుకు యత్నిస్తే తాము అడ్డుకుని తీరుతామని స్పష్టంచేశారు.

జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్

'మిమ్మల్ని మీరు జెన్‌జీ, జెన్ ఆల్ఫా అని పిలుచుకున్నా సరే.. మీరు చెప్పేది వినడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం. కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది? అందులో మీ పాత్ర ఏమిటి?, మీరు దేశం కోసం ఏం సాధించవచ్చు? అనే విషయాల గురించి తప్పక ఆలోచించాలి. దేశ ప్రయోజనాల విషయంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. దేశం సురక్షితంగా, బలంగా ఉంటేనే మనం నివసించడానికి ఒక ఇల్లు ఉంటుంది. పలు ప్రపంచ దేశాల్లో యుద్ధాలు, ఘర్షణల కారణంగా పౌరులు నిర్వాసితులుగా మారుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. కానీ మనకు ఆ పరిస్థితి లేదు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఘర్షణలు వంటి అనిశ్చితుల వల్ల ప్రపంచ దేశాల్లో ముడి చమురు, గ్యాస్, ఎరువుల సరఫరా ప్రభావితం అవుతోంది. అయినప్పటికీ భారత్ అన్ని పరిస్థితులను ఎదుర్కొని.. 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని బలమైన ప్రభుత్వమే ఈ స్థిరత్వానికి కారణం. యువత కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ముందుకు సాగాలి. అప్పుడే అనుకున్నది సాధించగలం' అని నిర్మలా సీతారామన్ విద్యార్థులకు సూచించారు.

నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్.. పలు కార్యక్రమాలకు శ్రీకారం

ఉదయం నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులను, 11:10 గంటలకు మూలపేటలోని డీఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించే అవకాశం ఉంది.మధ్యాహ్నం కోవూరు నియోజకవర్గంలో పర్యటన కొనసాగుతుంది. 12:15 గంటలకు కోవూరు పట్టణంలోని నెల్లూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చెన్నై-విజయవాడ హైవే వద్ద ఏర్పాటు చేసిన వేదికపై కోవూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగే సమన్వయ సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. ఈ పర్యటనకు సంబంధించి స్థానిక టీడీపీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు.

విశాఖలో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందా ?

కంచుకోటలలో సీన్ రిపీట్ :ఇక ఏపీలో కొన్ని కంచుకోటల్లాంటి జిల్లాలు ఉన్నాయి. అక్కడ సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ అన్నది సాధ్యమే అంటున్నారు. విజయవాడ, గుంటూరు లాంటి చోట్ల కూటమి ప్రభంజనం ఉంటుందని చెబుతున్నారు. అలాగే గోదావరి జిల్లాలలో తమ పట్టుని గట్టిగా నిలుపుకోవడానికి కూటమి మిత్రులు చూస్తున్నారు. ఇదే వరసలో ఉత్తరాంధ్రాలో పాగా వేయాలని చూస్తున్నారు. శ్రీఎకకుళం విశాఖ జిల్లాలు టీడీపీకి కంచుకోటలుగా ఉన్నాయి. విజయనగరంలో తేడా పాడాలు లేకుండా చిన్న శ్రీను లాంటి వారిని ఇటు వైపు లాగేసి మరీ అక్కడ కూడా కూటమి జెండా పాతేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఫలితాలు మరింత ఆసక్తిని రేపుతున్నాయి.

చెక్కుచెదరని విశాఖ :వైసీపీ 2019 ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించినప్పుడు విశాఖ జిల్లా చెక్కుచెదరలేదని అంటున్నారు. విశాఖ నగరంలో నాలుగు అసెంబ్లీ సీట్లూ టీడీపీ గెలుచుకుంది. 2024 నాటికి మొత్తానికి మొత్తం ఉమ్మడి జిల్లా సొంతం అయింది. ఇపుడు అదే మ్యాజిక్ ని రిపీట్ చేయడానికి చూస్తున్నారు అని అంటున్నారు. దీని మీద మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో పంచాయతీ వార్డు మెంబర్ నుంచి జీవీఎంసీ మేయర్ దాకా మొత్తం అన్నీ కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యకం చేశారు. వైసీపీకి ఎక్కడా చాన్స్ ఇచ్చేదే ఉండదని ఆయన చాలా నమ్మకంగా చెప్పారు. వైసీపీ వారు పోటీలో ఉంటే వారికి ముందే సంతాపం అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కామెంట్స్ చేశారు. విశాఖ జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ పట్టాభిరాం అయితే విశాఖ ప్రజలు వైసీపీకి ఎపుడూ చోటివ్వలేదని అదే మళ్ళీ రిపీట్ అవుతుందని అంటున్నారు.

పట్టు బిగించిందిలా :కూటమి చూస్తే ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే పట్టు బిగినంచింది. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు జరగలేదు కానీ కో ఆర్డినేషన్ మీటింగ్స్ జిల్లా స్థాయి నియోజకవర్గం స్థాయిలలో జరిగిపోతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఐక్యంగానే ముందుకు సాగాలి అన్న నినాదాన్ని గ్రౌండ్ లెవెల్ దాకా తీసుకుని వెళ్తున్నారు. మరో వైపు చూస్తే వైసీపీలో ఆ తరహా కో ఆర్డినేషన్ కనిపించడం లేదని అంటున్నారు. నాయకులు అంతా మీడియాకే పరిమితం అవుతున్నారని అంటున్నారు. ఇక వైసీపీ అధినాయకత్వం ఆరాటమే కానీ పోటీకి ఉత్సాహం చూపించే పరిస్థితి ఏ మేరకు ఉంది అన్నది కూడా చర్చకు వస్తోంది.

సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ :

సహజంగానే స్థానిక ఎన్నికలు అంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయని భావన ఉంది. దాంతో వైసీపీ నేతలు కూడా గట్టిగా బరిలోకి దిగడానికి ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇక అంగబలం అర్ధ బలమున్న కూటమికి కంచు కోటలలో విజయాలు సెంటిమెంట్ గా మారుతున్న నేపథ్యం ఉంది. దాంతోనే కూటమి నేతలు సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ అని ముందే ప్రకటిస్తున్నారు. ఈ విధంగా రాజకీయ ప్రత్యర్ధి వైసీపీ మీద ఎన్నికల కంటే ముందే నైతిక విజయాన్ని సాధించేందుకు చూస్తున్నారు అని అంటున్నారు.

50 శాతానికి మించి స్థానిక రిజర్వేషన్లు!

చేసి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై సూచనలు చేయాలని ప్రభుత్వం కోరింది. తొలుత ఆగస్టు 31 వరకు ఈ కమిషన్ కు గడువు విధించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గడువు తేదీని సెప్టెంబరు 30వ తేదీకి పెంచింది. అయితే ఆగస్టు నెలలో కమిషన్ ప్రాథమిక నివేదికలో బీసీ రిజర్వేషన్లను 28 శాతానికి పెంచుకోవ్చని సిఫార్సు చేసినట్లు ప్రచారం జరిగింది.

అయినప్పటికీ రాష్ట్రప్రభుత్వం మొండిగా 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటనలు చేయడమే ఉత్కంఠకు గురిచేస్తోందని చెబుతున్నారు. పక్కనున్న తెలంగాణలో కూడా 34 శాతంతో ఎన్నికలు నిర్వహించడానికి ఆ రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించగా, కోర్టులు అడ్డుకున్నాయని చెబుతున్నారు. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం మాత్రం 34 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతుండటమే ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఏ విధంగా చెప్పినా, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతుండటం వల్ల కోర్టులు అంగీకరిస్తాయా? అన్న ప్రశ్న వ్యక్తమవుతోందని అంటున్నారు. అయితే కోర్టులు అంగీకరించేలా ప్రభుత్వం ఏమైనా మేజిక్ చేస్తుందా? అంటూ పరిశీలకులు ఎదురుచూస్తున్నారు. పంచాయతీ రాజ్ చట్టంలో రిజర్వేషన్ పెంచుకునేందుకు వీలుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న వాదనలపై అధ్యయనం చేస్తున్నారని చెబుతున్నారు. మొత్తానికి స్థానిక ఎన్నికల వేడి రోజురోజుకు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహం ఎలా ఉంటుందన్నదే ఆసక్తి రేపుతోందని చెబుతున్నారు.

మౌలాబీ కుటుంబానికి కాంగ్రెస్ అండ

ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 15)



తన కన్న బిడ్డ సయ్యద్ తాశిక్ హత్యకు గురై 6 నెలలైనా హత్యకు పాల్పడిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయకపోవడానికి నిరసనగా గత కొంతకాలంగా సింగరాయకొండలోని శ్రీ చైతన్య స్కూల్ వద్ద నిరసన చేపట్టి న్యాయం జరగకపోవడంతో నిరాశ నిస్రుహులకు గురై ఆత్మహత్యకు పాల్పడి ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్‌లో మృతి చెందిన సయ్యద్ మౌలాబీ మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కనిగిరిలోని వారి నివాస గృహం వద్ద సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ,బిడ్డ హత్యలకు కారకులైన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని దోషులను రక్షించడం కోసం అధికార ప్రతిపక్షాలు నాటకాలు ఆడుతున్నాయని సైదా తీవ్రంగా విమర్శించారు వారి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజశేఖర్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్లా, కనిగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ పీరా, కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ మక్బుల్, బలసాని కోటేశ్వరరావు, అల్లోజి మస్తాన్, సంగటి మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ ప్లస్ గిద్దలూరులో ఘనంగా హిందీ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 15)

గిద్దలూరు పట్టణంలోని హైస్కూల్ ప్లస్లో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు ఖాదర్ వలి, ప్రసాద్, డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు హిందీ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ హిందీ భాషాభిమాని వ్యోహార్ రాజేంద్ర సింహ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ మాట్లాడుతూ హిందీ భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన భాషల్లో ఒకటని, విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో సులభంగా అనుసంధానం ఏర్పరుచుకోవచ్చని అన్నారు. హిందీ ఉపాధ్యాయులు ఖాదర్ వలి, ప్రసాద్, డాక్టర్ మొర్రి పిచ్చయ్య లు మాట్లాడుతూ వ్యోహార్ రాజేంద్ర సింహ్ హిందీ భాష అభివృద్ధి, ప్రచారం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 14ను ప్రతి సంవత్సరం జాతీయ హిందీ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. హిందీ ప్రపంచంలో విస్తృతంగా మాట్లాడే భాషల్లో ఒకటని, హిందీ ప్రచారం కోసం మహాత్మా గాంధీ కూడా విశేషంగా కృషి చేశారని వారు తెలిపారు. హిందీ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు విద్యా, ఉపాధి, పోటీ పరీక్షలు తదితర రంగాల్లో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాల గురవయ్య, సగీర్, విజయరాజు, శ్రీరామిరెడ్డి, శోభారాణి, శేఖర్, పీరయ్య, పాండురంగారావు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

వర్షాభావ వేళ ఆరుతడి పంటలే శరణ్యం


అధికారుల సూచన



షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి వంటి నీటి ఆధారిత పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న కురిసిన వర్షాలను సద్వినియోగం చేసుకుని కంది, మినుము, అలసంద వంటి ఆరుతడి పంటలను రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా కంది పంటకు బీమా చేసుకున్న రైతులు, తదనుగుణంగా తమ నిర్దేశిత సర్వే నెంబర్లలోనే కంది పంటను సాగు చేయాలని సూచించారు. రైతులు తాము పండిస్తున్న పంట వివరాలను ఇక పై ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని శ్రీనివాసులు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా జరిగే పంట నష్టానికి పరిహారం పొందాలన్నా, పంటల బీమా వర్తించాలన్నా, ప్రభుత్వ మద్దతు ధరకు ఉత్పత్తులను విక్రయించాలన్నా ఈ-పంట నమోదు ప్రక్రియ ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే అన్నదాత సుఖీభవ పథకాల ఆర్థిక సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమా కావాలన్నా, ఎరువుల కొనుగోలు సజావుగా సాగాలన్నా రైతుల దగ్గర ప్రత్యేక గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఇందుకోసం రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ ద్వారా సమీపంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, తమకు కేటాయించే 11 అంకెల రైతు విశిష్ట నెంబర్‌ను వెంటనే నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు — తెలుగు దినపత్రిక
16.09.26 బుధవారం

19న మెగా శానిటేషన్ డ్రైవ్

'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నిలిచేలా నిర్వహణ

అధికారులకు కలెక్టర్ రాజాబాబు దిశా నిర్దేశం

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒడా చైర్మన్ రియాజ్‌తో ప్రత్యేక సమావేశం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 15)

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ఈ నెల 19వ తేదీన 'మెగా శానిటేషన్ డ్రైవ్' నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ పి రాజాబాబు చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణ పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్‌లతో కలిసి మంగళవారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు వారు దిశానిర్దేశం చేశారు.

నిర్వహణ ఇలా....మున్సిపాలిటీ పరిధిలోని 80 వేలకు పైగా ఉన్న ఇళ్ల నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించేలా ప్రతి ఇంటికీ ప్రత్యేక నంబర్లతో కూడిన 2 కవర్లను ముందుగానే పంపిణీ చేయాలని కలెక్టర్ చెప్పారు. మెగా శానిటేషన్ డ్రైవ్ రోజున చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించేలా ప్రతి 50 ఇళ్లకు ఒకరిని కేటాయించాలని, వీరిపైన పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాలని చెప్పారు. చెత్త తరలింపునకు కూడా ప్రత్యేక వాహనాల కేటాయింపు, వాటికి మార్గాన్ని నిర్దేశించడంలోనూ ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ శానిటేషన్ డ్రైవ్ ' బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ' లో నిలిచేలా చేపట్టాలన్నారు. ఇందుకోసం మున్సిపాలిటీ, మెప్మా ఇబ్బందిని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదుగురు జిల్లాస్థాయి అధికారులను కూడా పరివేక్షించేలా నియమిస్తామన్నారు. (తరువాయి 4లో...)

శాఖలకు సంబంధించిన పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపండి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 15)

జిల్లాలోని పలు శాఖలకు సంబంధించిన పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సదరు వీక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి రాజబాబు కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఇందులో భాగంగా సిఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు, శాసనసభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించిన పలు పనులకు సంబంధించి విపులంగా సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రముఖంగా డైరీ యూనిట్, రోడ్లు భవనాల శాఖ తరపున నిర్వహించవలసిన రోడ్లు, గ్రామీణ నీటి సరఫరా, అద్దంకి బస్టాండ్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన పనులకు ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలను సంబంధిత శాఖల హెచ్ఓడిల ద్వారా అందజేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి చిరంజీవి, డిటిసి సుశీల, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందడమే ప్రభుత్వ లక్ష్యం

రానున్న 48 గంటల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి కావాలి

పొదిలి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాల వద్ద ఘనంగా వినాయక లడ్డు వేలంపాట

రూ.32,516లకు దక్కించుకున్న షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ



దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలి

అర్హులైన రైతులకు భూ హక్కులు కల్పించాలి

రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశంలో

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 15)


సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలతో పాటు గయాల్, గర్భ కండ్రిక, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ఒంగోలు ఆర్డీవో, కొండపి నియోజకవర్గ అన్ని మండలాల తహసీల్దార్లతో మంత్రి స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో గయాల్ భూములు ఆన్ లైన్ లో నమోదు కాకపోవడం వంటి సమస్యలతో వేలాదిమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, (తరువాయి 4లో...)

మేఘాల మాటున మాయాజాలం....


సూర్యకిరణాలతో మెరిసిన సాయంత్రపు ఆకాశం...!

మేఘాల మాటున సూర్యుడి మాయాజాలం

ఒంగోలు నగరంలో మంగళవారం సాయంత్రం ఆకాశం కనువిందు చేసింది. నీలాకాశంలో దట్టమైన మేఘాల మధ్య నుంచి సూర్యకిరణాలు వెలువడుతూ బంగారు వర్ణంలో మెరిసాయి. మేఘాల అంచులను తాకిన సూర్యకాంతి అద్భుత దృశ్యాన్ని షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ తన కెమెరాలో ఆ సుందర దృశ్యాన్ని బంధించారు. నగర వాసులను ఆకట్టుకున్న ఈ అందమైన దృశ్యాన్ని పలువురు ఆసక్తిగా వీక్షించారు.







ఘనంగా వినాయక చవితి వేడుకలు

రాముల వారి గుడి వద్ద గణనాథునికి 25 కేజీల లడ్డు సమర్పణ

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓబులశెట్టి రాధాకృష్ణదాస్, మోహన సుందరి దంపతులు

భక్తి పారవశ్యంలో మునిగిపోయిన భక్తులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 15)

స్థానిక విశ్వనాధపురంలోని ప్రసిద్ధ శ్రీ రాముల వారి గుడి ప్రాంగణం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధల నడుమ విశేష పూజలతో కళకళలాడింది. విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక భక్తులు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని గణనాథుని పై

పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కానుక అందేలా దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 16వ తేదీ చివరి గడువు ఉన్న నేపథ్యంలో మంగళవారం పొదిలి మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన జరిపి క్షేత్రస్థాయి ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా పొదిలి ఎంపీడీవో కార్యాలయం, స్వర్ణవార్డ్ సచివాలయం 5, తలమల్ల గ్రామ సచివాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పురోగతిపై డీఎల్‌లు, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 48 గంటల్లో పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడూ సాంకేతిక లేదా ఇతర కారణాలతో పెన్షన్‌కు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును ప్రభుత్వ నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌కు గల కారణాలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని మహిళలు కోరడంతో కలెక్టర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి హారతి అందించారు. అనంతరం మహిళలు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శివనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

19న మెగా శానిటేషన్ డ్రైవ్



ప్రజలకు విస్తృత అవగాహన : మెగా శానిటేషన్ డ్రైవ్ పైన ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికీ తెలియజేయాలని, ఫ్లెక్సీలు, హోర్డింగులతోనూ అవగాహన కల్పించాలని జనార్దన్, రియాజ్ సూచించారు. స్కూల్, కాలేజీ విద్యార్థులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. చెత్తను సేకరించే ప్రక్రియలో ఇంజనీరింగ్ విద్యార్థులను కూడా వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ డ్రైవ్ అనంతరం వ్యర్థాల నిర్వహణలో ఇదే స్ఫూర్తిని కొనసాగించేలా ప్రతి ఇంటికి 'మన ఒంగోలు-మన గౌరవం' నినాదంతో ప్రింట్ చేయించిన 2 ప్రత్యేక డస్ట్ బిన్నులు కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు చెప్పారు. ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకొని నగరం మొత్తం విద్యుత్ దీపాలంకరణ చేపట్టాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణయ్య, అసిస్టెంట్ కమిషనర్ నగేష్, మున్సిపల్ ఇంజనీర్ యెషయా, డిఈఈ పద్మజ, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలి



జిల్లా స్థాయిలో పరిష్కారం కాని భూ సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అర్హులైన పేదలకు భూమి హక్కులు కల్పించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి స్వామి అధికారులను ఆదేశించారు.

శాఖలకు సంబంధించిన పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపండి



ఘనంగా వినాయక చవితి వేడుకలు





తమకు గల అపారమైన భక్తిభావాన్ని చాటుకుంటూ షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణదాస్, మోహన సుందరి దంపతులు ఏకంగా 25 కేజీల భారీ దివ్య లడ్డును స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా రాములవారి గుడి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ గణనాథునికి ఘనంగా అర్చనలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో రాధాకృష్ణ దంపతులు సమర్పించిన 25 కేజీల భారీ లడ్డు ప్రసాదం అక్కడికి విచ్చేసిన భక్తులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన ప్రత్యేకతగా నిలిచిన ఈ లడ్డును తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి ఇంతటి భారీ లడ్డును బహుకరించిన ఓబులశెట్టి రాధాకృష్ణదాస్, మోహన సుందరి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు ఘనంగా అభినందించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ ఎత్తున ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ పాల్గొనమంతా గణపతి బప్పా మోరియా నినాదాలతో భక్తిపార్వస్య వాతావరణంలో మారు మ్రోగింది. తొలుత మేళతాళాలతో లడ్డూనూ దాత రాధాకృష్ణ తల పై పెట్టుకుని వారి ఇంటి వద్ద నుంచి కమిటీ సభ్యులు, పెద్దలు, స్నేహితులతో కలిసి ఊరేగింపుగా రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపం వరకు సాగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ అర్చకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాల వద్ద ఘనంగా వినాయక లడ్డు వేలంపాట



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)
పొదిలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొలి రోజు స్వామి వారి ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించిన లడ్డు వేలంపాట అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేలంపాటలో పట్టణ ప్రజలు, వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరికి పోటీ హోరా హోరీగా సాగడంతో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్, ఓబులశెట్టి కుసుమ హరప్రసాద్ కుమారుడు ఓబులశెట్టి రాధాకృష్ణ ఈ దివ్యమైన ప్రసాద లడ్డును రికార్డు స్థాయిలో రూ.32,516 లకు దక్కించుకున్నారు. గతేడాది కూడా రూ.27,516 కు గణేష్ లడ్డును దక్కించుకోవడం జరిగింది. వరుసగా రెండో ఏడాది కూడా లడ్డును రాధాకృష్ణ దక్కించుకోవడం పై గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పొదిలి పట్టణ నూతన అధ్యక్షులు భూమా రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్వయంగా రాధాకృష్ణ దంపతులకు లడ్డును అందజేసి అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో లడ్డును దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాధాకృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణను అభినందించారు.

కుందేరు బైపాస్ రోడ్డుకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, సెప్టెంబర్ 15)
కుందేరు నుంచి వేటపాలెం బైపాస్ రోడ్డు వరకు ప్రధాన మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ కోరారు. రాత్రి వేళల్లో రహదారి పూర్తిగా చీకటిమయంగా ఉండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో పలుమార్లు ఈ సమస్యపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. చీకటి కారణంగా ఈ మార్గంలో ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు గాయపడటంతో పాటు ప్రాణనష్టం కూడా జరిగినట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి కుందేరు నుంచి బైపాస్ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.



వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 15)
బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని ప్రధాన బిచ్ ల నందు వినాయక నిమజ్జనం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఇంకోల్లు సిఐ రామ్ నాయక్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మోటుపల్లి, పెదగంజాం, పెదపల్లిపాలెం బిచ్ లనుండు నిమజ్జన ఏర్పాట్లపై ఎస్ఐ రమేష్ తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇ కార్యక్రమంలో సిఐ రామ్ నాయక్, ఎస్ఐ ఎస్.రమేష్ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక బొమ్మల ఉచిత పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 15)
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి హైస్కూల్, ఉలవపాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు, గ్రామ ప్రజలకు పర్యావరణ హితమైన వినాయక బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే హానిని వివరించి, మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా ప్రకృతిని పరిరక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక బొమ్మలను స్వీకరించారు. పాఠశాల చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 15)
మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం భారత ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి అంజలి ఘటించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర్‌బాబు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు వివరించి, ఆయన క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర శ్రమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు తేజస్వి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, ఆధునిక భారత్ రూపకల్పనలో విశ్వేశ్వరయ్య అందించిన సాంకేతిక సేవలు, డ్యాముల నిర్మాణం, నీటిపారుదల ప్రాజెక్టులు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ దేశ పురోగతికి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన తెదేపా నాయకులు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టంబర్ 15)
కృష్ణా జలాలు విడుదల కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ దోర్నాల మండలం గంటవానిపల్లి సమీపంలోని ఫీడర్ కెనాల్ ను మరియు సుంకేసుల డ్యామ్‌ను గుర్రపుశాల టిడిపి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు ముండ్ల అబ్రహం మాట్లాడుతూ దశాబ్దాల ప్రజల కల సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు జాతికి అంకితం చేసి కృష్ణా జలాలను విడుదల చేయడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. కరవు నేలకు కృష్ణమ్మ జలాలు చేరడం రైతుల్లో కొత్త ఆశలు నింపిందన్నారు. కృష్ణమ్మ జలాలు ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేయాలని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగు, త్రాగునీటి ప్రయోజనాలు అందనున్న నేపథ్యంలో ప్రాజెక్టు ప్రాధాన్యత పై పశ్చిమ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ యేసయ్య, మామిళ్ల ఆదాం, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ యువ నాయకులు మామిళ్ళ ఆశయ్య, మామిళ్ళ యోహాను, గుర్రపుశాల ఫీల్డ్ అసిస్టెంట్ ముండ్ల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితా విడుదల



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 15)
చిన్నగంజాం మండలంలోని రెండో విడత మండల ప్రజా పరిషత్ (ఎంపిటిసి) జిల్లా ప్రజా పరిషత్ (జెడ్‌పిటిసి) సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాను మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి ఎంపిడిఓ కార్యాలయం నందు ప్రచారించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 15, 16 తేదీల్లో ఈ జాబితాల పై అభ్యంతరాల స్వీకరణ, 16న రాజకీయ పార్టీలతో సమావేశం, 18న జాబితా పై కలెక్టర్ అమోదం అనంతరం పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ వుంటుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె ధనలక్ష్మి, డిఎస్‌డబ్ల్యూ ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన తహశీల్దార్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 15)
మండల పరిధిలోని మోటుపల్లి, పెదపల్లిపాలెం, పెదగంజాం సముద్ర తీరంలో గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. మంగళవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల అధికారులు ముడు రేవుల్లో నిమర్జిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించారు. చిన్నగంజాం మండలంతో పాటు చుట్టుపక్కల మండలల నుండి నుంచి భారీగా గణేష్ విగ్రహాలు తీరనికి రానన్న దృష్ట్యా అప్రమత్తంగా వుండాలని మండల యంత్రాంగన్ని అదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, పిఆర్ ఎఈ డి దాసు, శ్రీనివాసరావు, ఆర్ఐ మునీర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో కొలువుదీరిన భారీ ప్రతిమలు భక్తులను ఆకర్షిస్తున్న వినాయకుడు


















(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 15)
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, కాలనీలు, ఆలయాల సమీపంలో ఏర్పాటు చేసిన ఈ భారీ గణనాథులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఒంగోలు నగరంలోని దక్షిణం బజార్ నందు పెన్నలు తో ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు పూజ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సతీమణి నాగ సత్య లత పాల్గొన్నారు, అలాగే కోర్టు సెంటర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం ద్వారకా నగర్ వద్ద మాజీ కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మ విష్ణు మహేశ్వర కాన్సెప్ట్ తో 22 అడుగుల వినాయకుని ఏర్పాటు చేశామని అన్నారు, అలాగే కుట్టుబోయినపాలెంలో కుట్టుబోయిన ఖాళీ యాదవ్, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో బాలాపూర్ గణేష్ వినాయకుడు ఎలా ఉంటాడో అదే విధంగా కళ్లు మూస్తూ తెరుస్తూ పైన శివుడు పార్వతుల ప్రతిమలతో 24 అడుగులు మరో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృష్ణుడి గుడి సమీపంలో, రంగుతోట, నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ భారీ గణనాథులను ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతులు, అలంకరణలతో దర్శనమిస్తున్న వినాయక విగ్రహాలను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా నగరంలోని ప్రధాన ప్రాంతాలు భక్తిశ్రద్ధలతో కళకళలాడుతున్నాయి. మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ప్రజలతో సచివాలయ సిబ్బంది మమేక మై పనిచేయాలి

మండవారిపాలెం ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరితగతిన అధికారులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 15)
మండవారిపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు హాజరై ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు లేకపోతేనే సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, ఇక పై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. నగర పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే త్రోవగుంట అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న స్మశానవాటిక, రహదారి సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. మండవారిపాలెం గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో ఎస్టిమేషన్ వేసినా నిధులు మంజూరు కాలేదని... ప్రస్తుతం మండల నిధులతో కొత్తగా ఎస్టిమేషన్ సిద్ధం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు దామచర్ల జనార్దన్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకటరావు, మాజీ వైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, నల్లమోతు బాలగంగాధర్, ఎంపీడీవో రాజశేఖర్, తహసీల్దార్ కృష్ణమోహన్, ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ ఉదయ భాస్కర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





పాఠశాల యాజమాన్య కమిటీ పునర్వ్యవస్థీకరణ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టంబర్ 15)

మండలంలోని మొత్తం 63 పాఠశాలల్లో ఎస్ఎంసి పునర్వ్యవస్థీకరణ ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 'ఎస్ఎంసి మార్గదర్శకాలు-2026" ఆధారంగా పాఠశాల విద్య, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని మండల విద్యాశాఖాధికారులు తెలిపారు. అన్ని పాఠశాలల్లో సెప్టెంబర్ 29న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు, సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ వివరాలు :

15.09.2026 ఎస్ఎంసి సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల. 18.09.2026 పాఠశాల నోటీస్ బోర్డు పై ఓటర్ల జాబితా ప్రదర్శన, 25.09.2026 ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం, తుది ఓటర్ల జాబితా ఖరారు, ప్రదర్శన అని తెలిపారు. 29.09.2026 ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక నిర్వహణ ఖరారు చేయడం జరిగింది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రమాణ స్వీకారోత్సవం, నూతన ఎస్ఎంసి మొదటి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు.

ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజినీర్స్ డే



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 15)

స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకుని 59వ ఇంజినీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెమినార్ హాల్‌లో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఏడాది "స్మార్ట్ ఇంజినీరింగ్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ త్రూ ఇన్నోవేషన్ అండ్ డిజిటలైజేషన్" అనే ఇతివృత్తంతో ఇంజినీర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ మసూద్ అలీ బేగ్ విద్యార్థినీ, విద్యార్థులకు ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇంజినీర్ల మేధోసంపత్తికి దర్పణంగా రూపుదిద్దుకునే నిర్మాణాలు దేశ ప్రగతికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి విశేష కృషి చేసి, అనేక ప్రాంతాలను సుభిక్షంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. నేటి ఇంజినీర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజానికి, దేశానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శంకర్‌బాబు, డాక్టర్ ఇష్తెఖర్ హుస్సేన్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ, డీన్ మహమ్మద్ రఫీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి విజయాలు చేకూర్చాలని విఘ్నేశ్వరుని పూజ

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు,సెప్టంబర్ 15)

సర్వ విజ్ఞాలు తొలగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి తరపున అందరం కలిసికట్టుగా పనిచేసి మంచి విజయాలు చేకూర్చాలని ఆ విగ్నేశ్వరుని ప్రార్థించామని అన్నారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటే పట్టణ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో అభివృద్ధి చెందుతుంది అని, ఇప్పటికీ అనేక కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు బండారు మదన్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ మేయర్ గంగాడ సుజాత, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, పాలపర్తి లక్ష్మి నారాయణ, శ్రీ కాళహస్తి బోర్డు డైరెక్టర్ కామరాజుగడ్డ కుసుమ కుమారి దంపతులు, ఆర్ల వెంకటరత్నం, గంగా భవాని, బోను దుర్గా, ఈవిఎస్ లక్ష్మి, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.







నేడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 15)

మండలంలోని మండల ప్రజా పరిషత్ (ఎంపిటిసి), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పిటిసి), సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఖరారు ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 16 బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం అదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ఎంపిక, హేతుబద్ధీకరణ, అభ్యంతరాల స్వీకరణలో భాగంగా రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శి, ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశనికి మండలంలోని అన్ని పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

భీమవరం హైస్కూల్ నందు విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 15)

మండలంలోని భీమవరం గ్రామంలోని జెడ్పిహెచ్‌యస్ ప్రభుత్వ పాఠశాల నందు మంగళవారం ప్రధానోపాధ్యాలు బి సుబ్బారావు సహకారంతో ఇన్చార్జి ప్రధానోపాధ్యాలు ఎస్‌వి శివరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రకాశం జిల్లా దిశ వారి ఆదేశాల మేరకు లింక్ వర్కర్ స్కీమ్ వారి అధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్, సిఫిలిస్, హెపటైటిస్ బి, క్షయ వ్యాధి, సుఖ వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాలు శివరావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవ్వరు కూడ ఈ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ ఒకరి నుంచి మరొకరుకు నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. సురక్షిత లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజిలు, కలుషితమైన రక్త మార్పిడి ద్వారా సంక్రమిస్తాయన్నారు. తల్లి గర్భవతి అయితే ఆమెకు పుట్టబోవు బిడ్డకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతుందని, ఎయిడ్స్ అంటూ వ్యాధి కాదు అని అంటించుకొను వ్యాధి అని, ఎయిడ్స్‌కి మందు లేదు అని, నివారణ ఒక్కటే మార్గం అని, ఆ నివారించగలిగిందే కండోమ్ అని, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ప్రతి నెలా ఉచితంగా ఏఆర్‌టి మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. క్షయ వ్యాధి, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఈ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాకిచెర్ల పిహెచ్‌సి, హెల్త్ సూపర్వైజర్ రఘునాథ్‌బాబు, స్కూల్ టీచర్స్ యం భాస్కర్, పిడి సుబ్బారావు, మస్తాన్, ఏయన్‌యం, యంఎల్‌హెచ్‌పి, ఆశ వర్కర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో వైభవంగా వినాయక చవితి వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర డాక్టర్ రెడ్డీజేసి విభాగం కార్యదర్శి యర్రం వెంకట్‌రెడ్డి, పార్వతి దంపతులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 15)

స్థానిక దర్శి రోడ్‌లోని ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలు అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక శోభ మధ్య జరిగాయి. రాష్ట్ర రెడ్డీ జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, పార్వతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అపార్ట్‌మెంట్ వాసులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పండుగను పురస్కరించుకుని ఉదయం నుంచే ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంగణం గణనాథుని నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కొలువుదీరిన విఘ్నేశునికి ఎర్రం వెంకటరెడ్డి, పార్వతి దంపతులు వేదోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, వినాయకుని కృపతో అందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం విచ్చేసిన భక్తులు, స్థానికులకు నిర్వాహకులు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు భక్తిభావంతో ప్రసాదాన్ని స్వీకరించి గణపతి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ పెద్దలు, ఉత్సాహంగా పాలుపంచుకుని వేడుకలను విజయవంతం చేశారు. అందరి సహకారంతో పండుగ వాతావరణం ఎంతో ఆనందదాయకంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

క్విస్ కళాశాలలో ఎస్ఐహెచ్ 2026 అంతర్గత హ్యాకథాన్

అద్భుతమైన ఆవిష్కరణలను చేసిన విద్యార్థులు

జాతీయస్థాయి పోటీకి 45 బృందాలు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 15)

విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానంతో సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఒంగోలులోని క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2026 అంతర్గత హ్యాకథాన్ (ఇంటర్నల్ హ్యాకథాన్)ని నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు 17 విభిన్న అంశాలపై ఇచ్చిన సమస్యలకు తమదైన శైలిలో పరిష్కారాలను చూపించారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఆటోమేషన్, ఫిలెనెస్ అండ్ స్పోర్ట్స్, హెరిటేజ్ అండ్ కల్చర్, వ్యవసాయం, ఫుడ్ టెక్, మెడిటెక్ బయోటెక్, హెల్త్ టెక్, స్మార్ట్ వాహనాలు, రోబోటిక్స్ అండ్ డ్రోన్స్, టూరిజం, బ్లాక్ చెయిన్ అండ్ సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ ఎడ్యుకేషన్, ట్రాన్స్ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ తదితర అంశాలపై కొన్ని ప్రాబ్లమ్ స్టేట్ మెంట్స్ ని ప్రతిపాదించగా వాటికి పరిష్కారాలు కనుక్కునే దిశగా విద్యార్థులు వివిధ ప్రాజెక్ట్ లు చేసి ప్రదర్శించారు. అంతర్గత హ్యాకథాన్ లో దాదాపు 128 బృందాలు పాల్గొని వారి ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. 42 హార్డ్ వేర్ ప్రాజెక్ట్ లు, 86 సాఫ్ట్ వేర్ ప్రాజెక్ట్ లను అభివృద్ధి చేశారు. కాగా వారిలో 45 బృందాలను ఎస్ఐ హెచ్ జ్యూరీ జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ప్రాజెక్టుల తయారీలో క్విస్ విద్యార్థులు ఎప్పుడూ ముందు ఉంటారని ఈ సందర్భంగా వారన్నారు. దీని పై ప్రత్యేక్ష శిక్షణ క్విస్ ప్రత్యేకత అని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర వైవి హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఐడియేషన్ అండ్ ఇన్నోవేషన్ విభాగాధిపతి, ఎస్ఐహెచ్ 2026 అంతర్గత హ్యాకథాన్ కన్వీనర్ డాక్టర్ ఎం గుణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ కేవీజే భార్గవ్‌తో పాటు డీన్లు, విభాగాధిపతులు, డైరెక్టర్లు, జ్యూరీ సభ్యులు, అధ్యాపకులు, మెంటర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





వైద్య సామగ్రి అందజేత



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 15)
చిన్నగంజాం ఆరోగ్య కేంద్రనికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సామగ్రిని వితరణ చేసిన దాత గండి పుల్లమ్మ సేవలు అభినందనీయమని ఎంఎన్ఓ సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం నందు జరిగిన కార్యక్రమంలో సోపిరాలకు చెందిన దాత దాత గండి పుల్లమ్మ అమే కుమారుడు పవన్ కుమార్ కలసి స్వంత నివులతో సమకుర్చిన గాయలకూ ఉపయోగించే డ్రెస్సింగ్ మెటీరియల్, ఆయింట్మెంట్లు, నార్మల్ సెలైన్లు, బ్లేడ్లు, కట్టు గుడ్లు, ప్యాడ్స్ ను గ్రామ పెద్దలు తుమ్మలపెంట జయరావు, చెరుకూరి పుల్లాయ్, యుడిసి రియాజ్ అహ్మద్ సమక్షంలో ఎంఎన్ఓ సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

కనిగిరి 32 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 15)
కనిగిరి పురపాలక ఎన్నికల నిర్వహణలో భాగంగా 32 వార్డుల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించి ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను ప్రకటించినట్లు మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో కమీషనర్ నోటీసు బోర్డులో జాబితాను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధుల సౌకర్యార్థం ఈ జాబితాలను కనిగిరి మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 15 నుంచి 17వ తేదీ సాయంత్రం వరకు కార్యాలయ పని వేళల్లో నిర్ణీత ఫారం 2, ఫారం 3 ద్వారా తెలియజేయాలని కమీషనర్ కోరారు.

ఉలవపాడు, కరేడు సెక్టార్లో పోషణ మాసం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 15)
మండలంలోని కరేడు సెక్టార్లో గల పెద్దపల్లిపాలెం అంగన్వాడి కేంద్రం నందు సిడిపిఓ డి మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 5 థీమ్స్గా ఉన్నవి. ప్రతివారం ఒక్కొక్క థీమ్ పైన కార్యక్రమం జరపాలి. అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడిగా భోజనం అనే అంశం పైన మరియు అంగన్వాడీ కేంద్రంలో వారాంతర భోజన క్యాలెండర్ మరియు పోషణ విలువలు కలిగి న ముసగాకుతో వంటలు మరియు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషక ఆహార విలువల గురించి ప్రతి ఒక్క తల్లి అవగాహన కలిగి ఉండాలి. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ అందుబాటులో ఉండి వారి అభివృద్ధి ఎంతో దోహదపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. అదేవిధంగా ఉలవపాడు సెక్టార్ అంగన్వాడీ కేంద్రంలో కూడా సూపర్వైజర్ కె. రమాదేవి ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఆస్పత్రుల నిర్మాణానికి ప్రాధాన్యం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

అద్దంకి నియోజకవర్గంలో ఆరు ఆసుపత్రులు, 30 సబ్‌సెంటర్లు
మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టంబర్ 15)
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొరిశపాడు మండలం ప్రాసంగులపాడులో రూ.1.77 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆస్పత్రుల నిర్మాణాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయడంతో పాటు కొత్త ఆస్పత్రులను నిర్మిస్తోందని మంత్రి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.1.70 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు వ్యయంతో ఆరు ఆస్పత్రులు, 30 హెల్త్ సబ్‌సెంటర్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రాసంగులపాడు పీహెచ్‌సీకి త్వరలో ప్రహరీ నిర్మిస్తామని చెప్పారు. అనంతరం ఎస్సీ కాలనీలో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనం, రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లను మంత్రి ప్రారంభించారు. రూ.33.70 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో చేపట్టిన ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రకాశం యువసాతి మిషన్ లక్ష్యాల సాధన పై జిల్లా కలెక్టర్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 15)
ప్రకాశం యువసాతి మిషన్ లక్ష్యాలు, ఉద్దేశ్యాల సాధనలో పాఠశాల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, మెంటార్ టీచర్లు తమ పాత్రను ఎంతవరకు విజయవంతంగా నిర్వహిస్తున్నారనే అంశంపై జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం, నాయకత్వ లక్షణాలు, మానసిక ఆరోగ్యం, భద్రత, జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలను పాఠశాల స్థాయిలో పెంపొందించడంలో యువసాతి మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. యువసాతి మిషన్ లక్ష్యాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసేందుకు వీజూలు, ప్రధానోపాధ్యాయులు, మెంటార్ టీచర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచేలా, సమస్యలను చర్చించేలా, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునేలా పాఠశాలల్లో అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన నిపుణులైన రిసోర్స్ పర్సన్లను ఆహ్వానించి, యువసాతి మిషన్ లక్ష్యాలు, కార్యక్రమాలపై వీడియోలు, ప్రసంగాలు, ఇతర అవగాహనా కార్యక్రమాల ద్వారా మెంటార్ టీచర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ అందించాలని సూచించారు. మెంటార్ టీచర్ల ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాలలో 8, 9, 10వ తరగతులు చదువుతున్న ప్రతి విద్యార్థికి యువసాతి మిషన్ కార్యక్రమాలను చేరువ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా 'నో బ్యాగ్ డే' రోజున యువసాతి మిషన్‌లో భాగంగా నిర్వహించే 'మిత్ర టాక్స్' ద్వారా విద్యార్థులు వివిధ అంశాలపై స్వేచ్ఛగా చర్చించేలా, తమ అభిప్రాయాలను పంచుకునేలా మరియు పరస్పరం నేర్చుకునేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ సామర్థ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన, వ్యక్తిగత భద్రత, జీవన నైపుణ్యాలను పెంపొందించడమే యువసాతి మిషన్ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది, సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కలెక్టర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక, నోడల్ అధికారి వి గిరిధర్ శర్మ, ఎస్ఎఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్, డిసిపిఓ దినేష్, డిపిఏ పి సిద్దిక్, మణికంఠ, శందీప్, కరుణాకర్, హరిదత్తు (టెక్నికల్ సపోర్ట్), తదితరులు పాల్గొన్నారు.



కిట్స్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో సాంకేతిక ప్రగతి వైపు యువత అడుగులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 15)
కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్), మార్కాపురంలో ఇంజనీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలి జయంతిని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అన్నా రాంబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి నాయకత్వం వహించారు. తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఇంజినీరింగ్ రంగానికి ఆయన అందించిన అపారమైన సేవలను స్మరించుకున్నారు. దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర అత్యంత కీలకమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించాల్సిన బాధ్యత యువ ఇంజినీర్లపై ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. క్రమశిక్షణ, నైపుణ్యం, అంకితభావం, పరిశోధనా దృక్పథం వంటి విలువలను విశ్వేశ్వరయ్య జీవితం నుంచి నేటి విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు.
కళాశాలలోని ఏ బ్లాక్ డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు, ఇంజినీరింగ్ రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలు, దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ వంటి రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని కార్యక్రమంలో సూచించారు. కేవలం ఉద్యోగ సాధనే లక్ష్యంగా కాకుండా, సమాజ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలను అందించే స్థాయికి యువ ఇంజినీర్లు ఎదగాలని ఆకాంక్షించారు. "విశ్వేశ్వరయ్య చూపిన మార్గం.. యువ ఇంజినీర్లకు స్ఫూర్తి, సాంకేతిక నైపుణ్యం.. దేశ ప్రగతికి బలమైన పునాది" అనే సందేశంతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లికి వందనం ఎక్కడ సార్ ?



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టంబర్ 15)
కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో మహిళలను నిలువునా మోసం చేసిందని అద్దంకి నియోజకవర్గం జై భీమ్ రావు భారత్ పార్టీ ఇంచార్జ్ పులిపాటి హేబెలు మంగళవారం ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో తల్లుల ఖాతాలో తల్లికి వందనం నగదు జమ చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. 10వ తరగతి పూర్తయి ఇంటర్మీడియట్లో చేరిన విద్యార్థులకు ఇంతవరకు తల్లికి వందనం అతి గతి లేదని హేబేలు విమర్శించారు. అధికారులు ఆగస్టు 30వ తేదీన జమ చేస్తామని టెక్నికల్ సమస్య ఉంది అని కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనంతో మహిళలకు శతగోపం పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఆలోచించి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజినీర్స్ డే

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 15)
స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విశ్వేశ్వరయ్య భవన్ ప్రాంగణం లో గల విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకుంటూ 59వ ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సంవత్సరం "స్మార్ట్ ఇంజనీరింగ్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ త్రూ ఇన్నోవేషన్ అండ్ డిజిటలైజేషన్" అనే థీమ్‌తో ఇంజనీర్స్ డేని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల టెక్నికల్ అడ్వైజర్ మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విద్యార్థినీ, విద్యార్థులకు ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధ్భంగా వారు తమ సందేశంలో ఇంజనీర్ల మేథోసంపత్తికి దర్పణంగా రూపుదిద్దుకున్న నిర్మాణాలు దేశ ప్రగతికి ప్రతీకలు. అటువంటి ఎన్నో నిర్మాణాలను జాతికి అందించి దేశంలో ఎన్నో ప్రాంతాలు సుభిక్షంగా తులతూగడానికి కారణమైన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ డానియల్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ సాధు నాయక్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ పిఓ సురేష్ కుమార్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పొదిలిలో జోరుగా ఇంటింటికీ టీడీపీ ప్రచారం

నీటి ట్యాంక్ ప్రాంతంలో హోరెత్తిన తెలుగుదేశం శ్రేణుల జోరు


ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల పై ఆరా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 15)

పట్టణంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, జనసందో మధ్య సాగింది. పట్టణంలోని 233వ బూత్ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతంలో బూత్ కన్వీనర్ షారబు దీపు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక రాజకీయాల్లో ప్రధానాంశంగా మారింది. ఇంటింటికీ తిరిగిన నాయకులు ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించడంతో పాటు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ విధానాలను వివరించారు. స్థానిక ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే పార్టీపై వారి ఉన్న అభిమానం స్పష్టమవుతోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రముఖ నాయకులు శ్రేణుల్లో జోష్ నింపారు. కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌చార్జి వరికుంట్ల అనీల్, పొదిలి పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, 4వ వార్డు కన్వీనర్ అల్లాబక్షు, ఐటీడీపీ నియోజకవర్గ ప్రెసిడెంట్ గిద్దలూరి శ్రీకాంత్, నాయకులు బొడ్డు సుబ్బయ్య, వీరిశెట్టి సురేష్, ముల్లా మాషుక్, ఉస్మాన్, జిందు, మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

41 మంది లబ్ధిదారులకు రూ.69.41 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 15)

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొని 41 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.69 లక్షల 41 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగించేలా చూడాలని తహశీల్దార్‌కు ప్రజాసంఘాలు విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 15)

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల గడువును 2026 సెప్టెంబర్ 30 నెలాఖరు వరకు పొడిగించేలా చూడాలని కోరుతూ మంగళవారం మాచర్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ బి కిరణ్ కుమార్ ను కలిసి దళిత ప్రజా సంఘ నాయకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద అర్హులైన వారు కొత్త పింఛన్ల కొరకు స్వర్ణ గ్రామం, వార్డు సచివాలయాల్లో 2026 సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 16 తేదీ వరకూ దరఖాస్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు గడువు ఇవ్వటం జరిగిందని, అర్హులైన వారు కొంతమంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, మరి కొంతమంది అర్హులైన వారు ఇంకా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవలసి ఉన్నదని, అర్హులై ఉండి దరఖాస్తు చేసుకునేవారు మిగిలిపోయారని ,ఇటీవల ప్రభుత్వ సెలవులు మూడు రోజులు రావడంతో 12 ,13 14 తేదీలలో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడం వల్ల అధికారులు ఎవరు అందుబాటులో ఉండరు కాబట్టి పలుమార్లు సర్వర్లు మొరాయించటం పట్ల చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారని, ఈ కారణములు చేత అర్హులై ఉండి పింఛన్లకు దరఖాస్తు చేసుకునేవారు మిగిలిపోయారని రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లకు దరఖాస్తు చేసుకునేవారు ఈసమస్యతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పింఛన్ దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30 చివరి వరకు పొడిగించేలా చూడాలని వారు తహశీల్దార్‌ను కోరారు. అలాగే ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ గడువును పొడిగించేలా చూడాలని మీడియా ద్వారా వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై తహశీల్దార్ సానుకూలంగా స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తానని ఆయన తెలియజేశారని వారు అన్నారు.

పరిశ్రమలకు రూ.16.60 కోట్ల రాయితీ యూనిట్ల స్థాపనకు త్వరగా ప్లాట్లు కేటాయించాలి

కలెక్టర్ రాజాబాబు ఆదేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 15)

జిల్లాలోని పరిశ్రమలకు సంబంధించిన 222 క్లెయిములకు రూ.16.60 కోట్ల రాయితీలను జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మంజూరు చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన ప్రకాశం భవనములో ఈ కమిటీ సమావేశం జరిగింది. పరిశ్రమల స్థితిగతులను జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా వివరించారు. ఇండోసోల్, బిపిసిఎల్, జెఎస్‌డబ్ల్యు, బిడిఎల్ వంటి మెగా ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ఒన్ ఫ్యామిలీ, ఒన్ ఎంటరెప్రెన్యూర్" కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే దిశగా అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అందిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి, పారిశ్రామికవేత్తలకు ఎటువంటి జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ' ఎలైట్ బిజినెస్ మీట్ ' లో నమోదైన యూనిట్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వాటిని సాధ్యమైనంత త్వరగా గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసక్తి చూపుతున్న యూనిట్లకు అవసరమైన భూమిని త్వరితగతిన కేటాయించేలా ఏపిఐఐసి అధికారులను ఆదేశించారు. అలాగే, ఎలైట్ బిజినెస్ మీట్‌లో పాల్గొన్న ఉత్సాహవంతులైన యూనిట్ హోల్డర్లకు బ్యాంకు రుణాలు త్వరితగతిన మంజూరయ్యేలా అవసరమైన సహకారం అందించి, రుణ సౌకర్యాలను సులభతరం చేయాలని ఎల్‌డీఎం కు స్పష్టం చేశారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలతో కూడిన పోస్టరును ఈ సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్‌డిఎం రమేష్, జిల్లా రిజిస్టార్ బాలాంజనేయులు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసీ, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.







ఆళ్ల నాని మృతికి ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 15)

మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని మృతికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర సంతాపం తెలిపారు. ఆళ్ల నాని అకాల మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఆళ్ల నాని తనదైన ముద్ర వేశారని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. సౌమ్యుడిగాఅందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొని మంచి మనిషిగా పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆళ్ల నాని మృతి ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన అందించిన సేవలు, చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.ప్రజల పట్ల ఆయన చూపిన ఆప్యాయతను ఎప్పటికీ మరచిపోలేమని తెలిపారు. ఈ విషాద సమయంలో ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి జనసేన అండ రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన జనసైనికులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 15)

మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త శీలం శ్రీను మృతిచెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు శీలం శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి రూ.5 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బుసా రామాంజనేయులు మాట్లాడుతూ, శీలం శ్రీను పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన క్రియాశీల కార్యకర్త అని, ఆయన మృతి పార్టీకి మరియు కార్యకర్తలకు తీరని లోటని అన్నారు. శ్రీను కుటుంబానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్త చనిపోతే స్పందించి ఈరోజు 5 లక్షల రూపాయల చెక్కును పంపించారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కార్యకర్తల కుటుంబాల పట్ల పార్టీకి ఉన్న బాధ్యతను చాటిచెప్పడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీను కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరి, మాచర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానికులు పాల్గొని శీలం శ్రీను కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వినాయకుని మండపాల దగ్గర యాగంటి పూజ కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 15)

మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన యాగంటి మాచర్ల నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. మాచర్లలో భక్తి, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. మండపాల వద్ద స్థానికులతో, యువతతో, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆత్మీయంగా మమేకమైన యాగంటి మల్లికార్జున రావుకు నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. మాచర్ల ప్రజలతో మమేకమవుతూ ప్రజా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా యాగంటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ, యాగంటి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి, చెన్న, బొట్టు కోటేశ్వరరావు, కృష్ణ, స్వామి, కొండలు, వెంకటేష్, శివ, శ్రీను,తదితరులతో పాటు స్వామివారి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

బద్వేలు మున్సిపాలిటీ 40 వార్డులుగా విభజన

తుది నోటిఫికేషన్ విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 15) బద్వేలు పురపాలక సంఘాన్ని 40 వార్డులుగా విభజిస్తూ (డీలిమిటేషన్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (రాయపూడి) వారి ఉత్తర్వుల మేరకు ఈ విభజన ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల నియమాలు 1994, రూల్ 13 ప్రకారం 40 వార్డుల తుది విభజన వివరాలను ఫారం-6 లో ఖరారు చేస్తూ, ఈ సమాచారాన్ని సెప్టెంబర్ 14న ఆంధ్రప్రదేశ్ అధికారిక గెజిట్‌లో ప్రచురించినట్లు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం మరియు పూర్తి వివరాల పరిశీలన కోసం ఫారం-6 ప్రతిని బద్వేలు మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డిఓ) కార్యాలయాల నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ వెల్లడించారు. పురపాలక సంఘ పరిధిలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

వైభవంగా శివానగర్లో వినాయక చవితి వేడుకలు

వినాయకుని వద్ద మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 15)
వినాయక చవితి పురస్కరించుకొని బద్వేల్ మున్సిపాలిటీ పరిధి శివానగర్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, మంగళవారం వినాయక చవితి రెండవ రోజు బాగంగా తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కార్యకర్తలు సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, అనంతరం మధ్యాహ్నం వినాయకుని వద్ద ప్రతి సంవత్సరం మాదిరే మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఒక గంటపాటు మహిళలు వివిధ రకాల రంగవల్లులను తీర్చిదిద్దారు, మహిళలు వేసిన ముగ్గులను న్యాయ నిర్ణీతలు పబ్బతి శ్రీదేవి, చక్రపాణి ఉమాలు దాదాపు అర్ధగంట పాటు ముగ్గులను పరిశీలించి బహుమతులను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనపరిచారు. ఈ పోటీలలో మొదటి బహుమతి సింగంశెట్టి సుమలత, రెండవ బహుమతి అల్లం సుజత, మూడో బహుమతి కలకడ రాధా, నాలుగవ బహుమతి ఎం సుధా, 5వ బహుమతి యాసాని రమాదేవిలు ఎంపికయ్యారు. వీరికి పిఎన్ఆర్ షాపింగ్ మాల్ అభిరామ్ శారీ మందిర్ అండ్ కిడ్స్ వేర్ యజమాని పెసల నాగరాజా సహకారంతో బహుమతులను న్యాయ నిర్ణీతలు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి జిల్లా జాయింట్ సెక్రెటరీ పబ్బతి శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ చక్రపాణి ఉమా, కడప జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి గౌరవ సలహాదారులు వల్లం కొండు ధనలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ఉత్సవ కమిటీ సభ్యులు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అనంతరం ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వచ్చిన పలువురిని శాలువాలతో సత్కరించారు. వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొన్న కాలనీవాసులకు, పట్టణ ప్రజలకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్న ప్రసాదం నిర్వహించారు.

మహాసభ బిల్డింగ్ నిర్మాణానికి ఆర్యవైశ్యులందరూ కృషి చేయాలి

సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి మండల స్థాయిలో నిర్వహించాలి

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం వైస్ చైర్మన్‌గా కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, జిల్లా జాయింట్ ట్రెజరర్‌గా మల్లెముల నారాయణ నియామకం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 15) ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న భవన నిర్మాణానికి నా వంతు కృషి అందజేస్తానని కొలిశెట్టి వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం ఉదయం ప్రముఖ వ్యాపారవేత్త కొలిశెట్టి వెంకటసుబ్బయ్యకు కడప జిల్లా వర్తక వాణిజ్య విభాగం వైస్ చైర్మన్, వారి సతీమణి కొలిశెట్టి నాగవేణికి మహిళా మండలి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, మల్లువేముల నారాయణకు జిల్లా జాయింట్ ట్రెజరర్‌గా నియమిస్తూ జిల్లా కమిటీ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సీవీ నాగేశ్వరరావ్, గౌరవ అధ్యక్షులు కెవి సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజు, జాయింట్ సెక్రెటరీ సముద్రాల పుల్లయ్య, మహిళా మండలి జిల్లా టెజరర్ దేవతి లలిత, జిల్లా జాయింట్ సెక్రటరీ చింతకుంట ధనలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొలిశెట్టి సుబ్బారావు, యువజన సంఘం స్టేట్ సెక్రటరీ గాజులపల్లె లక్ష్మి నరసింహ, పాలకవర్గం ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు మరియు పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ కడప జిల్లా ఆర్యవైశ్య సంఘంలో పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, అలాగే జిల్లాలో సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని వేగంగా పెంచాలన్నారు. విజయవాడ నగరంలో జరుగుతున్న ఆర్యవైశ్య భవన నిర్మాణానికి విరాళాలు సేకరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభలో కడప జిల్లా రెండవ స్థానంలో అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. మరో మీటింగ్‌లో ప్రథమ స్థానంలో ఉండే విధంగా నిలిచేందుకు జిల్లాలోని సభ్యులందరూ కష్టపడి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.





ఘణంగా శ్రీహరిబాబు పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 15) మండలంలోని కడవకుదురు గ్రామం నందు మంగళవారం జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కోండ్రగుంట శ్రీహరి బాబు జన్మదిన వేడుకలు మండల తెదేపా యవత, నాయకుల ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యవకులు శ్రీహరితో భారీ కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పుష్పాగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల వీరరాఘవులు, తెలుగు యవత, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తౌశిక్ మౌలాబి చావుకి కారణమైన వారిని అరెస్ట్ చేయాలి

వారి కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
వ్యవసాయ భూమి, తండ్రికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలి
కలెక్టరేట్ వద్ద దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3) తౌశిక్ ,మౌలాబి చావుకి కి కారణమైన రమణారెడ్డి వారికి సహకరించిన వారిని అరెస్టు చేయాలని వీరి కుటుంబానికి 20 లక్షల ఎక్స్గేషియా ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ ఫిబ్రవరి 14న సింగరాయకొండ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో జరిగిన ఆరో తరగతి విద్యార్థి తౌశిక్, ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా బలవ వర్మ మరణం చెందిన మౌలాబి కుటుంబానికి 20 లక్షల ఎక్స్గేషియా ఇవ్వాలన్నారు. ఏడు నెలల గడిచిన తౌశిక్ మరణం పై నెల్లూరు ఏ ఎస్పి చైతన్య నవోదయ కోచింగ్ నిర్వహకులు రమణారెడ్డి వారికీ, సహకరించిన వారిని అరెస్టు చేయలేదన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు డీఈఓ రేణుక స్కూల్ పర్మిషన్ లేదని రద్దు చేసిందన్నారు. కానీ హైకోర్టుకెళ్లి ఒంగోలు ఎంపీ మాగుంట రాజకీయ పలుకుబడి ఉపయోగించి మరల సింగరాయకొండలో వేసవి సెలవులలో కోచింగ్ సెంటర్ ను అగ్రకుల అహంకారంతో, అధికార పార్టీ అండతో స్కూల్ తెరిచి నడుపుతున్నాడన్నారు. తన కొడుకు చనిపోయి నా ప్రభుత్వ అధికారులు స్పందించలేదని ప్రతిపక్ష పార్టీలు కూడా తమను ఆదరించలేదని మౌలాభి మనోవేదన చెందిందన్నారు. నెల్లూరు, మార్కాపురం, బాపట్ల జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన ఎక్కడ జయటఅటశ్రీం మౌలాబి తనకు న్యాయం జరగాలని ముఖ్యమంత్రి సభల్లో నిరసన తెలిపేదన్నారు. మౌలాబిని నెల్లూరు జిల్లాలో కూడా పోలీసులు బెదిరించారన్నారు. మౌలాబికి న్యాయం జరగకపోగా కూటమి ప్రభుత్వంలో ఖాళీల నిఘా బెదిరింపులు ఎక్కువ అయ్యాయన్నారు. అంతట మౌలాబి ఈ నెల 10వ తేదీన సింగరాయకొండలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోగా మంగళవారం కనిగిరిలో ఖననం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏటువంటి ఎక్స్గ్రేషియా ప్రకటించలేదన్నారు. ఏ ప్రభుత్వ అధికారి కూడా మౌలాబి కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజాబాబును కలెక్టరేట్లో కలిసి మౌలాబి కుటుంబానికి రెండు ఎకరాల భూమి, మైనార్టీ కార్పొరేషన్ నుంచి నాలుగు లక్షల ఎక్స్గ్రేషియా, తండ్రికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్, మాల మహానాడు నాయకులు కిరణ్ కుమార్, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ పోలా జీవరత్నం, తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి

సింగరాయకొండ విద్యార్థి, తల్లి మృతికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత
అధికార, ప్రతిపక్ష నేతల అండతోనే కేసును నీరుగార్చే కుట్ర
స్పందించని జగన్‌కు ప్రతిపక్ష నాయకుడిగా ఉండే అర్హత లేదు
బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 15) రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల అరాచకాలకు అంతులేకుండా పోతోందని, సింగరాయకొండలో విద్యార్థి సయ్యద్ తౌసీఫ్ హత్య, ఆ బిడ్డకు న్యాయం జరగాలని పోరాడిన తల్లి ఆత్మహత్య చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కనిగిరిలో జరిగిన బాధిత మాతృమూర్తి అంత్యక్రియల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసును నీరుగార్చే కుట్ర

సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ వెనుక అధికార పార్టీకి, ప్రతిపక్ష వైసీపీకి చెందిన నాయకులతో పాటు ఒక పోలీస్ ఉన్నతాధికారి బంధువులు ఉన్నారని, అందుకే ఈ కేసును పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని రామచంద్రయాదవ్ ఆరోపించారు. ఈ ఘటన వెనుక ఎంతటి పెద్దవారున్నా తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా ఆ తల్లిదండ్రులు న్యాయం కోసం పోరాడుతుంటే, విద్యాశాఖ, పోలీస్ వ్యవస్థ వారిని వేధించి, బెదిరించి ఆ తల్లి ఆత్మహత్య చేసుకునే స్థాయికి తీసుకువచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తర్వాత కూడా పోస్టుమార్టం చేయకుండా 36 గంటల పాటు ఆ కుటుంబాన్ని పోలీసులు భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు.

నారా లోకేష్ రాజీనామా చేయాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. విద్యాశాఖను గాలికి వదిలేసి, విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద ముడుపులు తీసుకుంటూ వారికి రాజ్యసభ వంటి పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వనరులు, భూములను దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాల మీద లేదని మండిపడ్డారు. కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని హత్య చేస్తే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని, ఇలాంటి ఘటనలకు నారా లోకేష్ బాధ్యత వహించాలన్నారు.

జగన్ కు సిగ్గుండాలి

రాష్ట్రంలో ఇంత దారుణం జరిగి ఒక విద్యార్థి, తల్లి ప్రాణాలు కోల్పోతే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రౌడీలు, గుండాలకు అన్యాయం జరిగితే పరిగెత్తుకుంటూ వెళ్లే జగన్‌కు ఈ ఘటనపై స్పందించే తీరిక లేదా అని నిలదీశారు. అలాగే టీడీపీ సోషల్ మీడియా ఈ ఘటనను కులం, మతం రంగు పులిమి పక్కదారి పట్టించే నీచమైన చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. చిలకలూరిపేటలో బీటెక్ చదువుతున్న మైనార్టీ విద్యార్థినిని దారుణంగా కాల్చి చంపినా, ఇప్పుడు ఆరవ తరగతి విద్యార్థిని హత్య చేసి తల్లి ఆత్మహత్యకు కారణమైనా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. ముస్లిం మత పెద్దలు, సమాజం ఈ అరాచకాలపై స్పందించాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీవై పార్టీ అండగా ఉండి పోరాడుతుందని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు.



పేకాట శిబిరం పై దాడి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 15)

మండలంలోని చెన్నుపాడు గ్రామ పరిధిలో రెండు చోట్ల పేకాట ఆడుతున్న 15 మంది వ్యక్తులను మంగళవారం పోలీసులు అధిపతి తీసుకున్నారు. స్థానికులు సమాచార ఇవ్వటంతో పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి 15 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 6060 రూపాయల నగదు10 ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరైనా అసాంగే కార్యక్రమాలకి పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



బీసీ జనరల్ అయితే గంటా వెంకటయ్య యాదవ్ వైపే మొగ్గు?

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 15)

బద్వేలు పురపాలక సంఘం చైర్మన్ పీఠంపై పట్టణ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. చైర్మన్ స్థానం బీసీ జనరల్ కు రిజర్వ్ అయితే ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం పై అప్పుడే సమీకరణాలు, అంచనాలు మొదలయ్యాయి. ఈ రేసులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కార్యకర్త గంటా వెంకటయ్య యాదవ్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు పట్టణంలో ప్రచారం బలంగా వినిపిస్తోంది.



కలిసొచ్చే టీడీపీ కుటుంబ నేపథ్యం....

మైదుకూరు రూరల్ మండలం బస్వాపురం గ్రామానికి చెందిన వెంకటయ్య యాదవ్ కుటుంబం మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీకి విధేయులుగా నిలిచింది. ఆయన తండ్రి గంటా వెంకటయ్య గతంలో స్థానిక సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా పలుమార్లు టీడీపీ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పార్టీ శ్రేణులు గుర్తుచేస్తున్నాయి. ఈ బలమైన రాజకీయ, పార్టీ నేపథ్యం ఆయనకు ప్రధాన కలసొచ్చే అంశంగా మారుతోంది.

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో....

బద్వేలు పట్టణంలోని దిగువ బ్రాహ్మణవీధికి చెందిన వెంకటయ్య యాదవ్‌కు పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సహా అన్ని సామాజిక వర్గాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటారని అనుచరులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తింపు పొందడం, చైర్మన్ పదవి దక్కితే పట్టణాభివృద్ధికి ప్రాధాన్యమిస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పార్టీలో ఏకాభిప్రాయానికి అవకాశం.....

స్థానిక టీడీపీలోని వివిధ వర్గాలతో వెంకటయ్య యాదవ్‌కు మంచి సత్సంబంధాలు ఉన్నాయి. పార్టీలోని ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన వ్యక్తిగా ఆయన పేరు తెరపైకి వస్తుండటంతో చైర్మన్ రేసు మరింత ఆసక్తిగా మారింది.

అయితే, మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్‌పై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే పూర్తి రాజకీయ సమీకరణాలు స్పష్టమవుతాయి. ఒకవేళ రిజర్వేషన్ బీసీ జనరల్‌కు ఖరారైతే టీడీపీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది బద్వేలు రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.

తిరుమల తిరుపతి దేవస్థానం వేద పారాయణదారుణిగా సర్రాజు సాయినాథ శర్మ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 15)

తిరుమల తిరుపతి దేవస్థానం వేద పారాయణదారుణిగా సర్రాజు సాయినాథ శర్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కనిగిరిలోని శ్రీ విజయమార్తాండేశ్వర స్వామివారి దేవస్థానంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సాయినాథ్ శర్మ రోజు వేద పారాయణం చేస్తారు. ఈసందర్భంగా దేవస్థానం ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఈవో గిరిరాజు నరసింహబాబు సాయినాథ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కనిగిరి తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ కూడా సాయినాథ శర్మకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ నాకు సహాయ సహకారం అందించిన అందరికి కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్, కనిగిరి బ్రాహ్మణ కళ్యాణ సదన్ చైర్మన్ ధూళిపాళ్ళ వీరభద్రరావు, రిటైర్డ్ విఆర్ఓ ఎం ప్రసాద్, వాలిచర్ల మధుసూదన్ రావులు ఆయనకు అభినందనలు తెలియజేసారు. వేద సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు వారిని ఆకాంక్షించారు.





పొదిలిలో వైన్ షాపుల రెన్యూవల్ ప్రక్రియ షురూ

నూతన ఎక్సైజ్ పాలసీ కింద సెప్టెంబర్ 21 లోపు ఫీజుల చెల్లింపునకు తుది గడువు

స్పష్టం చేసిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, ఇన్‌స్పెక్టర్ అరుణ కుమారి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 2026-27 నూతన ఎక్సైజ్ పాలసీ గెజిట్ మార్గదర్శకాలకు అనుగుణంగా, పొదిలి నియోజకవర్గ పరిధిలోని మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ వేగవంతమైంది. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు ఆధ్వర్యంలో వైన్ షాపుల లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి అరుణ కుమారి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి పొదిలి పరిధిలోని అన్ని షాపుల యజమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నూతన ఎక్సైజ్ పాలసీ తాలూకు నిబంధనలను అధికారులు లైసెన్స్‌దారులకు వివరించారు. నగర పంచాయతీ పరిధిలోని షాపులకు వార్షిక రిటైల్ ట్యాక్స్ రూ.71,50,000 కాగా, రెన్యూవల్ నిమిత్తం రూ.27,20,000, పర్మిట్ రూమ్ కోసం రూ.7,50,000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయి స్లాబ్ షాపులు వార్షిక రిటైల్ ట్యాక్స్ రూ.60,50,000 ఉన్న ఈ షాపులకు రెన్యూవల్ ఫీజు రూ.23,00,000గాను, పర్మిట్ రూమ్ ఫీజు రూ.5,00,000గాను ఖరారు చేశారని చెప్పారు. రిజర్వుడ్ కేటగిరీ షాపు వార్షిక రిటైల్ ట్యాక్స్ రూ.30,30,000 ఉన్న ఈ దుకాణానికి రెన్యూవల్ కింద రూ.11,50,000 అలాగే పర్మిట్ రూమ్ కోసం రూ.5,00,000 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కరువు ప్రకారం లైసెన్స్ దారులు అందరూ సెప్టెంబర్ 21 లోపు సంబంధిత చలానాలు ప్రభుత్వానికి జమ చేసి తమ షాపుల లైసెన్సులను విధిగా రెన్యువల్ చేసుకోవాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి అరుణ కుమారి స్పష్టం చేశారు. గడువులోగా ఫీజులు చెల్లించని దుకాణాల పై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

పల్లిపాటి శ్రీనును పరామర్శించిన జాలిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 15)

ఇటీవల పనిచేస్తూ అనారోగ్యానికి గురైన పెద్దపల్లిపాలెం గ్రామానికి చెందిన పల్లిపాటి శ్రీనును వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి మంగళవారం పరామర్శించారు. లారీ లోడింగ్ చేస్తూ మెడ వద్ద బలమైన గాయానికి గురైన పల్లెపాటి శ్రీను గుంటూరు హాస్పిటల్లో చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనిని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ త్వరగా కోలుకోవాలని కోరుతూ, ధైర్యంగా ఉండమని, ఆర్థిక చేయూతని అందిస్తూ భవిష్యత్తులో కూడా మీ కుటుంబానికి అండగా ఉంటామని జాలిరెడ్డి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాల కృష్ణారెడ్డి, వల్లభుని బ్రహ్మేశ్వరరావు, వల్లభుని రామనాథం, వార్డు మెంబర్ నాయుడు వెంకయ్య, వల్లభుని రవిరాజు, గొల్లపోతు వెంకట రమణయ్య, పీతా వెంకట రమణయ్య, నాయుడు చంద్రబోస్, పల్లెపాటి క్రిష్ణయ్య, శ్రీను, రాజశేఖర్,వెంకట సుబ్బారావు, ముసలయ్య, విష్ణు, ప్రసాద్, వెంకటేశ్వరావు, యయ్యాల సుబ్బారావు, నాయుడు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనానికి నిధులు మంజూరు చేయండి

జిల్లా కలెక్టర్ ఎం విజయసునీతకు విన్నవించిన జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్






(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)

పొదిలి పట్టణంలోని ఓబులశెట్టి వారి వీధిలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్ర భవనానికి నిధులు మంజూరు చేసి పనిని పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం పొదిలి పర్యటనకు వచ్చిన మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతకు టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులతో చర్చించి అవసరమైన నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సిసిటీవీ ఫుటేజ్ సహాయంతో పోగొట్టుకున్న గొలుసును బాధితునికి అందించిన ఎస్ఐ సూరెడ్డి రాజేష్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 15)



ఈ నెల 8వ తేదీన కాలేజీ రోడ్డు సమీపంలో బంగారం గొలుసు పోగొట్టుకున్న ఫిర్యాదుదారునికి దానిని మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తిరిగి అప్పగించడం జరిగింది. వివరాల్లోకి వెళితే సీసీటీవీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి, రోడ్డు పై పడి ఉన్న గొలుసును తీసుకున్న వ్యక్తిని గుర్తించి, అతని వద్ద నుండి దానిని స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల నిఘా వల్లే ఇది సాధ్యమైందన్నారు. గొలుసును తిరిగి అప్పగించడం పై పోలీసులకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.